ఓమ్

# అథ దయానంద - ఋగ్వేద భాష్య - భాస్కరారంభము

## ప్రథమాష్టకమున ప్రథమాధ్యాయము

అందు

### ప్రథమమండలము - ప్రథమానువాకము

( ప్రథమ సూక్తము )

మధుచ్ఛన్దా ఋషిః, 'అగ్నిః' (ఈశ్వరో భౌతికశ్చ) దేవతా, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

తత్రాద్యే మన్త్రే ఽగ్నిశబ్దే నేశ్వరేణాత్మ భౌతికావర్థావుపదిశ్యేతే. ఇందు మొదటిమంత్రమున అగ్నిశబ్దముచే ఈశ్వరుడు ఆత్మ, భౌతిక అగ్నిఅను రెండర్థములుపదేశింపబడుచున్నవి.

అగ్ని మీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్

హోతారం రత్నధాతమమ్. ౧.

అగ్నిమ్ ఈళే, పురః,ఽహితమ్, యజ్ఞస్య, దేవమ్,

ఋత్విజమ్, హోతారమ్, రత్నధాతమమ్.

పదార్థః:- (అగ్నిమ్)పరమేశ్వరం, భౌతికం వా "ఇంద్రం మిత్రం వరుణ మగ్ని మాహురథో దివ్యః స సుపర్ణో గరుత్మాన్. ఏకం సద్ విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వాన మాహుః.

(ఋగ్. ౧. ౧౬౪. ౪౬.)

అనేనైకస్య సతః పరబ్రహ్మణ ఇంద్రాదీని బహుధా నామాని సంతీతి వేదితవ్యమ్."తదేవాగ్ని స్తదాదిత్య స్తద్వాయు స్తదు చంద్రమాః

vivo U20 · AI Camera 2021.10.19 11:5

Scanned with CamScanner

తదేవ శుక్రం తద్ బ్రహ్మ తా ఆపః స ప్రజాపతిః (యజు ౩౨. ౧.)యత్ సచ్చిదానందాదిలక్షణం బ్రహ్మ తదేవాత్రాగ్న్యాదినామ వాచ్య మితి బోధ్యమ్. 'బ్రహ్మహ్యగ్నిః' శ. ౧.౪.౨.౧౧. 'ఆత్మా వా అగ్నిః' శ ౧. ౨. ౩. ౨. అత్రాగ్నిర్ బ్రహ్మాత్మనోర్ వాచకోఽస్తి. ''అయం వా అగ్నిః ప్రజాశ్చ ప్రజాపతిశ్చ'' (శత ౯. ౧. ౨. ౪౨.)అత్ర ప్రజాశబ్దేన భౌతికః, ప్రజాపతిశబ్దేనేశ్వరశ్చాగ్నిర్ గ్రాహ్యః'' ''అగ్నిర్ వై దేవానాం వ్రతపతిః ఏతద్ధ వై దేవావ్రతం చరన్తి యత్ సత్యమ్'' (శ. ౧. ౧. ౧. ౨. ౫) సత్యాచారనియమపాలనం వ్రతమ్ తత్పతి రీశ్వరః. ''త్రిభిః పవిత్రై రపుపోద్ధ్యర్కం హృదా మతిం జ్యోతిరనుప్రజానన్, వర్షిష్ఠం రత్న మకృత స్వధాభిరాదిద్ ద్యావా పృథివీ పర్యపశ్యత్ (ఋ. ౩. ౨౬. ౮) అత్రాగ్నిశబ్దస్యానువృత్తేః ప్రజానన్నితి జ్ఞానవత్త్వాత్ పర్యపశ్య దితి సర్వజ్ఞత్వా దీశ్వరో గ్రాహ్యః.

యాస్కముని రత్రోభయార్థకరణాయాగ్నిశబ్దపురఃసరమేతన్మంత్ర మేవం వ్యాచష్టే. అగ్నిః కస్మాదగ్రణీ ర్భవత్యగ్రం యజ్ఞేషు ప్రణీయతేఽఙ్గం నయతి సన్నమమానోఽక్నోపనో భవతీతి స్థౌలాష్ఠీవిర్న క్నోపయతి న స్నేహయతి త్రిభ్య అఖ్యాభ్యో జాయతే ఇతి శాకపూరిణితా దక్తా ద్దగ్ధాద్ వా నీతాత్ స ఖల్వేతే రకార మాదత్తే గకార మనక్తేర్ వా దహతేర్ వా నీః పరస్తస్యైషా భవతీతి-అగ్నిమీళేఽగ్నిం యాచామీళిరధ్యేషణా కర్మా పూజాకర్మా వా, దేవో, దానాద్ వా దీపనాద్ వా ద్యోతనాద్వా ద్యుస్థానో భవతీతి వా యో దేవః సా దేవతా. హోతారం హ్వాతారం జుహోతేర్ హోతే త్యౌర్ణవాభో రత్నధాతమం రమణీయానాం ధనానాం దాతృతమమ్. (నిరు. ౭. ౧౪, ౧౫)

అగ్రణీః సర్వోత్తమః సర్వేషు యజ్ఞేషు పూర్వ మీశ్వరస్యైవ ప్రతిపాదనా త్తస్యాత్రగ్రహణమ్. దగ్ధాదితి విశేషణాత్ భౌతికస్యాపి చ.

ప్రశాసితారం సర్వేషా మణీయాంస మణోరపి. రుక్మాభం స్వప్నధీగమ్యం విద్యాత్తం పురుషం పరమ్ (౧) ''ఏతమేకే వదన్త్యగ్నిం మనుమన్యే ప్రజాపతిమ్, ఇంద్ర మేకేఽపరే ప్రాణమపరే బ్రహ్మ శాశ్వతమ్. (౨) (మను. అ. ౧౨. శ్లో ౧౨౨. ౧౨౩) అత్రాప్యగ్న్యాదీని

U20 · AI Camera 2021.10.19 11:54
Scanned with CamScanner

పరమేశ్వరస్య నామాని సన్తీతి. ఈళే అగ్నిం విపశ్చితం గిరా యజ్ఞస్య సాధనమ్. శ్రుష్టీవానం ధితావానమ్. (ఋ. ౩. ౨౭. ౨) విపశ్చితమీళే ఇతి విశేషణాదగ్నిశబ్దేనాత్రేశ్వరో గృహ్యతే. అనన్తవిద్యావత్త్వాత్ చేతన స్వరూపత్వాచ్చ.

అథ కేవలం భౌతికార్థగ్రహణాయ ప్రమాణాని :- యదశ్వం తం పురస్తా దుదశ్రయం స్తస్యాభయేఽనాష్ట్రే నివాతేఽగ్ని రజాయత తస్మా ద్యత్రాగ్నిం మన్థిష్యన్స్యా త్తదశ్వమానేతవై బ్రూయాత్. స పూర్వేణో పతిష్ఠతే వజ్రమేవైత దుచ్ఛ్రయంతి తస్యాభయేఽనాష్ట్రే నివాతేఽగ్ని ర్జాయతే (శత. ౨. ౧. ౪. ౧౬). వృషో అగ్నిః, అశ్వో హ వా ఏష భూత్వా దేవేభ్యో యజ్ఞం వహతి. (శత. ౧. ౩. ౩. ౨౯. ౩౦). వృషవ ద్యానానాం వోఢృత్వాద్ వృషోఽగ్నిః. తథాఽయమగ్ని రాశుగమయితృ త్వేనాశ్వో భూత్వా కలాయన్త్రైః ప్రేరితః సన్ దేవేభ్యో విద్వద్భ్యః శిల్పవిద్యావిద్భ్యో మనుష్యేభ్యో విమానాది యానసాధనసంగతంయానం వహతి ప్రాపయతీతి, తూర్ణిర్ హవ్యవాడితి.'' (శత. ౧. ౩. ౪. ౧౨). అయ మగ్నిర్ హవ్యానాం యానానాం ప్రాపకత్వేన శీఘ్రతయా గమ కత్వా ద్ధవ్యవాట్ తూర్ణిశ్చేతి. ''అగ్నిర్వై యోనిర్యజ్ఞస్య'' (శ. ౧. ౪. ౩. ౧౧) ఇత్యాద్యనేక ప్రమాణై, రశ్వనామ్నా భౌతికోఽగ్నిర్వాత్ర గృహ్యతే. ఆశుగమనహేతుత్వా దశ్వోఽగ్ని ర్విజ్ఞేయః. వృషో అగ్నిః సమిధ్యతేఽశ్వో న దేవవాహనః. తం హవిష్మన్త ఈళతే. (ఋ. ౩. ౨౭. ౧౪) యదా శిల్పిభి రయ మగ్ని ర్యంత్రకలాభిర్ యానేషు ప్రదీప్యతే తదా దేవవాహనో దేవాన్ యానస్థాన్ విదుషః శీఘ్రం దేశాన్తరేఽశ్వ ఇవ వృష ఇవ చ ప్రాపయతి. తే హవిష్మన్తో మనుష్యా వేగాదిగుణవంత మశ్వ మగ్ని మీడతే కార్యార్థ మధీచ్ఛన్తి ఇతి వేద్యమ్.

(ఈళే) స్తువే, యాచే, అధీచ్ఛామి, ప్రేరయామి వా. (పురోహితమ్) పురస్తాత్ సర్వం జగద్దధాతి ఛేదన ధారణాకర్షణాది గుణాంశ్చాపి తమ్. పురోహితః పురఏనం దధతి హోత్రాయ వృతః కృపాయమాణోఽన్వధ్యాయత్. (ని.౨.౧౨) (యజ్ఞస్య) ఇజ్యతేఽసౌ యజ్ఞస్తస్య మహిమ్నః కర్మణో విదుషాం, సత్కారస్య సంగతస్య సత్సంగత్యోత్పన్నస్య విద్యాదిదానస్య శిల్పక్రియోత్పాద్యస్య వా, యజ్ఞః కస్మాత్

ప్రఖ్యాతం యజతి కర్మేతి నైరుక్తా యాజ్ఞో భవతీతి వా యజు రున్నో భవతీతి వా బహుకృష్ణాజిన ఇత్యౌపమన్యవో యజూంష్యేనం నయన్తీతి వా. (నిరు. ౩.౧౯) (దేవమ్)దాతారం హర్షకరం విజేతారం ద్యోతకం వా, (ఋత్విజమ్)యః ఋతౌ ఋతౌ ప్రత్యుత్పత్తికాలం సంసారం సంగతం యజతి కరోతి తథా చ శిల్పసాధనాని సంగమయతి సర్వేషు ఋతుషు యజనీయ స్తమ్. ఋత్విగ్ దధృగ్ (అ. ౩. ౨. ౫౯)అనేన కర్తరి నిపాతనమ్. తథా కృతో బహులమితి కర్మణి వా, (హోతారమ్) దాతార మాదాతారం వా, (రత్నధాతమమ్) రమణీయాని పృథివ్యాదీని సువర్ణాదీని చ రత్నాని దధాతి = ధాపయతీతి రత్నధా. అతిశయేన రత్నధా ఇతి రత్నధాతమ స్తమ్.

ప్రమాణార్థమ్ ;- (అగ్నిమ్) 'ఇన్ద్రం మిత్రం' (ఋ. ౧. ౧౬౪. ౪౬) ఈ ఋగ్వేదప్రమాణమువలన పరబ్రహ్మకు ఇంద్రుడు మున్నగు చాల నామములున్నవి. 'తదేవాగ్నిః' (య. ౩౨. ౧) ఈ యజుర్వేద ప్రమాణమువలన సచ్చిదానందాదిలక్షణములుగల బ్రహ్మమే ఇక్కడ అగ్ని మున్నగు నామములతో చెప్పబడినది యని తెలిసికొనవలెను. 'బ్రహ్మహ్యగ్నిః', (శ. ౧. ౪. ౨. ౧౧), అట్లే 'ఆత్మా వా అగ్నిః' (శ. ౧. ౨. ౩. ౨) ఈ శతపథబ్రాహ్మణప్రమాణములవలన 'అగ్ని' బ్రహ్మకు, ఆత్మకు వాచకము. 'అయం వా అగ్నిః'.(శ. ౯. ౧. ౨. ౪౨) శతపథప్రమాణమువలన అగ్నిశబ్దముచే ప్రజా=భౌతికఅగ్ని, మఱియు ప్రజాపతి=ఈశ్వరుడు గ్రహింపబడును. అగ్నిర్ వై దేవానాం వ్రతపతిః (శత. ౧. ౧. ౧. ౨౫) ఈ ప్రమాణమువలన సత్యాచరణరూపమగు నియమపాలనము వ్రతమనబడును. దానికి పతి (వ్రతపతి) ఈశ్వరుడు ఇక్కడ 'అగ్ని'ని వ్రతపతి అందురు. "త్రిభిః పవిత్రైః" (ఋ. ౩.౨౬. ౮) ఈ ఋగ్వేదమంత్రమున 'అగ్ని' శబ్దము అనువర్తించును. ఇక్కడ 'అగ్ని'ని జ్ఞానవంతుడగుటచే 'ప్రజానన్' అని చెప్పినారు. మఱియు సర్వజ్ఞుడగుటవలన 'పర్యపశ్యత్' అను క్రియ ప్రయోగింపబడినది. కావున నిక్కడ 'అగ్ని' శబ్దముతో ఈశ్వరుడు గ్రహింపబడుచున్నాడు.

యాస్కముని 'ఈశ్వరుడు' 'భౌతిక-అగ్ని' అను రెండర్థములు ఈవిధముగ చేయుటకు "అగ్ని శబ్దపూర్వకమగు నీమంత్రమునకు



vivo U20 · AI Camera 2021.10.19 11:54
Scanned with CamScanner

వ్యాఖ్యానము జేసినాడు. 'అగ్నిః కస్మాదగ్రణీర్ భవతి (నిరు. ౭. ౧౪. ౧౫) ఇక్కడ 'అగ్ని'ని 'అగ్రణీః' అనిరి. సర్వోత్తమ–ఈశ్వరుడు అని దాని యర్థము. ఏలయన యజ్ఞమునందు ముందుగా ఈశ్వరుని ప్రతిపాదనయే జరుగును. కావున 'అగ్ని' శబ్దముచే ఈశ్వరుడు గ్రహింపబడును. ''దగ్ధాత్, విశేషణముండుటవలన భౌతికమగు అగ్ని గ్రహణముకూడ అగును.

ప్రశాసితారం సర్వేషాం (మను ౧౨. ౧౨౨) ''ఏత మేకే వదన్త్యగ్నిం'' (మ. ౧౨. ౧౨3) ఈ మనువు ప్రమాణములందును అగ్ని మున్నగునవి పరమేశ్వరుని నామములు. ''ఈళే అగ్నిం....'' (ఋ. 3. ౨౭. ౨) ఈ ఋఙ్మంత్రమున 'విపశ్చిత్' పదము అగ్నికి విశేషణమగుటవలన 'అగ్ని'చే ఈశ్వరగ్రహణము. ఏలయన ఈశ్వరుడు (అగ్ని,) విపశ్చిత్ = అనన్తవిద్యావంతుడు, చేతనస్వరూపుడు – అని యర్థము. భౌతికాగ్ని విపశ్చిత్ కాదు.

ఇక అగ్ని శబ్దము కేవలము భౌతికము అనుటకు ప్రమాణములు ''యదశ్వం తమ్'' (శ. ౨. ౧. ౪. ౧౬), 'వృషోఽగ్నిః' అశ్వోహవా (శ. ౧. 3. 3. ౨౯. 3౦) ఈ శతపథబ్రాహ్మణ ప్రమాణములందు, అగ్ని 'వృష' అని చెప్పబడినది. ఏలయన అగ్ని=వృషః=ఎద్దువలె యానములను వహించును. వోఢా = దేశాంతరమునకు గొనిపోవునది. అగ్ని ఆశుగామీ=త్వరగా పోవునది. కావున అశ్వమై కలాయంత్రముల ప్రేరితమై, దేవ = శిల్పవిద్యావిద్వాంసులకు విమానాది యానములను ప్రాప్తింపచేయును. ''తూర్ణిర్ హవ్యవాట్ (శ. ౧. 3. ౪. ౧౨) ఈ ప్రమాణమువలన హవ్య=యానముల ప్రాపకమగుటవలన అగ్ని హవ్యవాట్ అనబడును. యానములను శీఘ్రముగ గమకము=చేర్చునది యగుటచే తూర్ణి యనబడును. ''అగ్నిర్ వై యోనిర్ యజ్ఞస్య'' (శత. ౧. ౪. 3. ౧౧) ఇట్టి యనేక ప్రమాణములవలన అశ్వనామముచే భౌతిక–అగ్ని గ్రహింపబడును. శీఘ్రగమనమునకు హేతువగుటవలన అగ్ని అశ్వమనబడును. ''వృషోఽగ్నిః'' (ఋక్. 3. ౨౭. ౧౪) ఈ ఋఙ్మంత్రప్రమాణమువలన అగ్నిశబ్దము భౌతికాగ్నికి వాచకము. శిల్పులు ఈయగ్నిని యంత్ర–కళలతో యానములందు ప్రదీప్తము చేసి

Scanned with CamScanner

నపుడు అది దేవవాహన మనబడును. యానస్థులయిన విద్వాంసులను అశ్వమువలె ఎద్దువలె మఱియొకచోటుకు చేర్చును. మఱియు నా హవిష్మంతులగు మనుష్యులు వేదాదిగుణయుక్తులై అశ్వరూపమగు అగ్నిని కార్యసిద్ధికొఱకు కామించెదరు. (పురోహితమ్) (నిరు. ౨. ౧౨) ప్రమాణమువలన ఎవనిని లేక దేనిని ముందుంచుదురో అతడు లేక అది పురోహితశబ్దముచే జెప్పబడును. (యజ్ఞస్య) (నిరు. 3. ౧౯) ఈప్రమాణమువలన యజ్ఞమున కర్థము ప్రసిద్ధమైన యజనకర్మ-యజ్ఞము. ఇది నైరుక్తులమతము, 'యాచ్ఞా' యజ్ఞమనబడును. ఇది ప్రార్థనాయోగ్యమగును. లేక యజుర్వేద మంత్రములతో నియ్యబడిన ఆహుతుల వలన తడిసిన దగును. బహుకృష్ణాజినములు-నల్లనిమృగచర్మములు ఉండుటవలన యజ్ఞమన బడునని ఔపమన్యవాచార్యుని మతము - యాజుషమంత్రము దీనిని ముందుకు నడపును కావున యజ్ఞమనబడును. (ఋత్విజమ్) ఋత్విక్ దధృగ్ (అ. 3. ౨. ౫౯) ఈసూత్రమువలన ఋత్విక్ శబ్దము కర్తయందు నిపాతము. లేక 'కృతో బహులమ్' (వా. 3. 3. ౧౧3) ఈ వార్తికమునను సరించి కర్మకారకమున నిది ప్రయోగము.

అన్వయః-అహం యజ్ఞస్య పురోహిత మృత్విజం హోతారం రత్నధాతమం దేవ మగ్ని మీళే. (౧)

సపదార్థాన్వయః - (పరమేశ్వరః) అహం యజ్ఞస్య ఇజ్యతేఽసౌ యజ్ఞ స్తస్య కర్మణో విదుషాం సత్కారస్య సంగతస్య సత్సంగత్యోత్పన్నస్య విద్యాది దానస్య (పురోహితం) పురస్తాత్సర్వం జగద్ధాతి ఛేదన ధారణాకర్షణ గుణాంశ్చాపి తమ్ (ఋత్విజం) య ఋతౌ ఋతౌ ప్రత్యుత్పన్నకాలం సంసారం సంగతం యజతి, కరోతి తం (హోతారం) దాతార మాదాతారం వా (రత్నధాతమం) రమణీయాని సువర్ణాదీని చ రత్నాని దధాతి=ధాపయతీతి రత్నధా అతిశయేన రత్నధా ఇతి రత్నధాతమ స్తం దేవం దాతారం హర్షకరం విజేతారమ్ అగ్నిం పరమేశ్వరం (ఈళే) స్తువే యాచే.

భావార్థము :- నేను, (యజ్ఞస్య) యజ్ఞపుమహిమ కర్మనెఱుగు వారి సత్కారము సంగతివలన సత్సంగతివలన నుత్పన్నమగు విద్యాది

దానరూపమగు యజ్ఞముయొక్క, (పురోహితమ్) పురోహితుని, ప్రథమమున సర్వజగత్తును ధరించునట్టియు, ఛేదనధారణ ఆకర్షణ ఆది గుణములు ధారణచేయునట్టియు, (ఋత్విజమ్) ప్రతిఋతువు-ప్రతి ఉత్పత్తికాలమున ప్రపంచమును సంగతము చేయునట్టియు, (హోతారం) దాతయు గ్రహీతయునైన, (రత్నధాతమమ్) సుందరములైన పృథివి, సువర్ణము మొదలగువానిని రత్నములను మిక్కిలిగ ధారణ చేయునట్టియు, (దేవమ్) దాత, విజేత, హర్షకారియు నైన, (అగ్నిమ్) పరమేశ్వరుని (ఈళే) స్తుతించుచున్నాను, ప్రార్థించుచున్నాను.

సం.-సపదార్థాన్వయః(భౌతికాగ్నిః)అహం యజ్ఞస్య ఇజ్యతేఽసౌ యజ్ఞస్తస్య, శిల్పక్రియోత్పాద్యస్య (పురోహితం) పురస్తాత్ సర్వం జగద్ధాతి ఛేదనధారణాకర్షణాదిగుణాంశ్చాపి తం (ఋత్విజం) యః శిల్పసాధనాని సంగమయతి సర్వేషు ఋతుషు యజనీయస్తం (హోతారం) దాతార మాదాతారం వా (రత్నధాతమం) రమణీయాని సువర్ణాదీని రత్నాని దధాతి=ధాపయతీతి రత్నధా అతిశయేన రత్నధా ఇతి రత్నధాతమ స్తం, (దేవం) ద్యోతకమ్ (అగ్నిం) భౌతికమ్(ఈళే) అధీచ్ఛామి, ప్రేరయామి.

తెలుగుభాషార్థము :- నేను, (యజ్ఞస్య) శిల్పవిద్యవలన నుత్పన్నమగు యజ్ఞముయొక్క, (పురోహితమ్)పురోహితమును, సర్వజగత్తును ధరించు ఛేదనధారణ-ఆకర్షణాదిగుణయుక్తమును (ఋత్విజమ్) శిల్పసాధనములను సంగతముచేయు సర్వఋతువుల సంగతికి యోగ్యమును (రత్నధాతమమ్) రమణీయములగు సువర్ణాదిరత్నములను మిక్కిలిగ ధారణచేయు, (దేవమ్) ప్రకాశకమునగు, (అగ్నిమ్) భౌతికాగ్నిని, (ఈళే) కామించుచున్నాను. దానిని యంత్రాదులందు ప్రేరితము చేయుచున్నాను.

సం. భావార్థః :- అత్ర శ్లేషాలంకారేణోభయార్థగ్రహణ మస్తీతి బోధ్యమ్. ఇతోఽగ్రే యత్ర యత్ర మంత్రభూమికాయా ముపదిశ్యేత ఇతి క్రియాపదం ప్రయుజ్యతేఽస్య సర్వత్ర కర్తేశ్వర ఏవ బోధ్యః. కుతః? వేదానాం తేనైవోక్తత్వాత్. పితృవత్ కృపాయమాణ ఈశ్వరః సర్వవిద్యాప్రాప్తయే సర్వజీవహితార్థం వేదోపదేశం చకార. యథా

పితా౽ధ్యాపకో వా స్వపుత్రం శిష్యం చ ప్రతి త్వమేవం వదైవం కురు, సత్యం వద, పితర మాచార్యం చ సేవ స్వానృతం మా కుర్వీత్యుపదిశతి. తథైవాత్ర బోధ్యమ్. వేదశ్చ సర్వజీవకల్యాణార్థ మావిర్భూతః. ఏవ మర్థో౽త్రోత్తమ పురుషప్రయోగః. వేదోపదేశస్య పరోపకారార్థత్వాత్. అత్రాగ్నిశబ్దేన పరమార్థవ్యవహార విద్యా సిద్ధయే, పరమేశ్వర భౌతికౌ ద్వావర్థౌ గృహ్యేతే.పురా ఆర్యైర్ యా౽శ్వవిద్యానామ్నా శీఘ్రగమనహేతుః శిల్పవిద్యా సంపాదితేతి శ్రూయతే సాగ్నివిద్యైవాసీత్. పరమేశ్వరస్య స్వయం ప్రకాశత్వ సర్వప్రకాశకత్వాభ్యా మనంతజ్ఞానవత్త్వాత్ భౌతికస్య రూపదాహప్రకాశ వేగఛేదనాది గుణవత్త్వా చ్ఛిల్పవిద్యాయాం ముఖ్యహేతుత్వాచ్చ ప్రథమం గ్రహణం కృతమస్తీతి వేదితవ్యమ్.'

భావార్థము-తెలుగు :- ఈమంత్రమున శ్లేషాలంకారమున్నందున, అగ్నిశబ్దముచే ఈశ్వరుడు భౌతికమగు అగ్ని-నిప్పు అను రెండర్థములు గ్రహింపబడును. అని తెలిసికొనునది. ఇక ముందుకూడ ఎక్కడెక్కడ మంత్రభూమికలో 'ఉపదిశ్యతే' 'ఉపదేశింపబడును' అను క్రియాపదము ప్రయోగింపబడునో అక్కడ నంతట కర్త ఈశ్వరుడని యెఱుంగునది. ఏలయన వేదముల నతడే యుపదేశించెను. తండ్రివలె దయాళువగు నీశ్వరుడు సర్వవిద్యాప్రాప్తికొఱకు, సర్వజీవులకు హితము జేయుటకు వేదముల నుపదేశించెను. తండ్రి అధ్యాపకుడు తన పుత్రునకు, శిష్యునకు ఉపదేశించునట్లు. ''నీవిట్లు మాటలాడుము, ఇట్లు చేయుము, సత్యము చెప్పుము, తండ్రికి ఆచార్యునకు సేవచేయుము, అసత్యవ్యవహారమాచరింపకు. అని ఈశ్వరుడుపదేశించునని యెంచుము. వేదము సర్వజీవుల కల్యాణార్థము ప్రకటమైనది. ఏలయన ఇక్కడ ఉత్తమపురుష (ఈళే-స్తుతింతును) ప్రయోగమున్నది. వేదోపదేశము పరోపకారార్థమే.

ఇక్కడ అగ్నిశబ్దముచే పరమార్థవిద్యమఱియు వ్యవహారవిద్య సిద్ధికొఱకు పరమేశ్వరుడు భౌతికాగ్ని-నిప్పు రెండర్థములు గ్రహింపబడుచున్నవి. పూర్వమున ఆర్యులు అశ్వవిద్య పేరుతో శీఘ్రగమనమునకుహేతువగు శిల్పవిద్యను సిద్ధముచేసి యుండిరి. అదియే అగ్ని

విద్య అని వినుచున్నాము. పరమేశ్వరుడు స్వయముగా ప్రకాశించు లక్షణము కలవాడు, సర్వప్రకాశకుడు నగుటచే, అనంతజ్ఞానవంతుడు. మఱియు అగ్ని (భౌతికము) రూపము, దాహము, ప్రకాశము, వేగము, ఛేదనము మున్నగు గుణములు కలదగుటచే శిల్పవిద్యకది ముఖ్య హేతువు. కావున నిట ప్రథమముగా దానిని గ్రహించినట్లు తెలియ నగును.

భాష్యసారము :- ౧. ఈశ్వరుడు (అగ్ని) యజ్ఞమహిమ, యజ్ఞ కర్మ నెఱుగు విద్వాంసులసత్కారము, సత్సంగతి వానివలన కలుగు విద్యాదిదానము ననుయజ్ఞమునకు పురోహితుడు. అతడు ముందు నుండియే సర్వజగత్తును ధరించువాడు. ఛేదనధారణ ఆకర్షణాదిగుణ యుక్తుడును. అతడు ప్రతిఋతువు ప్రత్యేక ఉత్పత్తికాలమున జగ త్తును సంగతము చేయును. అనగా నేపదార్థము నెట్లు నిర్మింపవల యునో యట్లుసరిగా సన్నిపదార్థములను నిర్మించును, ఉత్పత్తికాలమున సర్వపదార్థముల నొసంగువాడు ప్రళయసమయమున నాపదార్థముల నన్నింటిని గ్రహించును. అనగా స్థూలసృష్టిని సూక్ష్మము చేసి కారణ రూపమున మార్చి తనయందే యుంచుకొనును. అతడే పృథివ్యాది భూతములను, సువర్ణరత్నాది పదార్థముల ధరింపజేయును. అతడు సర్వసుఖదాత జీవులకు హర్షము కలిగించువాడు, విజేతయునై యున్నాడాపరమేశ్వరుడు. అట్టి పరమేశ్వరుని నేను స్తుతియింతును. నేనతనినుండి సర్వసుఖములను యాచింతును.

(౨) భౌతిక-అగ్ని భూమియందు లభించు నీయగ్ని-నిప్పు శిల్ప విద్యవలన నేర్పడు కార్యరూపయజ్ఞమునకు పురోహితుడు - అనగా సమస్తజగత్తును ధరించుచున్నది. అయగ్ని ఛేదనము, ధారణము, ఆకర్షణము మున్నగు గుణములు కలిగియుండును. శిల్పసాధనము లను సంగతమొనర్చును. అట్లే సర్వ-ఋతువులందును సంగతికి యోగ్యమైనది. సుఖముల నొసంగునది, సుఖములను గ్రహించునదియు. సర్వ సుందరములయిన సువర్ణాదిరత్నములను ధరింపజేయునది. సర్వ మూర్తద్రవ్యములను ప్రకాశింపజేయు ట్టిభౌతికాగ్నిని నేను కామించు

Scanned with CamScanner

చున్నాను. యంత్రాదులలో దానిని నియోగింతును. దానితో ననేక కార్యముల నొనర్తునని భావము.

అలంకారము :- ఈమంత్రమున శ్లేషాలంకారముండుటవలన అగ్నిశబ్దమునకు ఈశ్వరుడు, భౌతిక-అగ్ని-నిప్పు అని రెండర్థములు చెప్పబడినది.

సమీక్ష :- ఈమంత్రమునకు దేవత-ప్రతిపాద్యవిషయము 'అగ్ని'. మంత్రమున (దేవతా సూచకమగు) అగ్నిశబ్దముకూడ పఠింపబడి యున్నది. దయానందమహర్షి యీ మంత్రమునగల శ్లేషాలంకారము వలన అగ్ని-పదముచే ఈశ్వరుడు భౌతికమగు అగ్నిఅను రెండర్థములు గ్రహించియున్నారు. దాని ననుసరించియే మంత్రమునకు వ్యాఖ్య నొనరించిరి.

సాయణాచార్యులు మంత్రగతమగు అగ్ని పదముచే అగ్నినామక 'దేవుడు' అని అర్థము స్వీకరించియున్నారు. ఇట 'అగ్ని' అనగా 'యజ్ఞియ' అగ్నియని సాయణాచార్యుల యభిప్రాయము. ఈమంత్రమున అగ్ని పదమునకు నాలుగు విశేషణపదములున్నవి. 'పురోహితమ్, దేవమ్, ఋత్విజమ్, రత్నధాతమమ్.' అని సాయణాచార్యులు అగ్నికి విశేషణములైన ఈనాలుగుపదముల వ్యాఖ్యానమున అసఫలులైరి. రాజున కతని పురోహితుడు రాజుయొక్క యభీష్టములను సిద్ధము చేయునట్లు అగ్నికూడ యజ్ఞాపేక్షితహోమమును సిద్ధముచేయును. కావున అగ్ని యజ్ఞమునకు పురోహితుడని సాయణాచార్యులకథనము. కాని యజ్ఞము జడము. దానికి అపేక్ష యెట్లుకలుగును? యజ్ఞమునకు హోమ మపేక్షితమనుట సరికాదు. యజ్ఞము, హోమము రెండు నొక్కటియే. ఇట్టి యర్థముతో ఆచార్యులు సంతుష్టిపడక అథవా లేక అని 'పురోహితమ్' శబ్దమునకు రెండవయర్థము యజ్ఞమునకు పూర్వ భాగముగ ఆహ్వనీయరూపమున 'అవస్థిత-అగ్ని' అని చేసినారు. అట్లే సాయణులు 'దేవమ్' పదమునకు అర్థము దానాదిగుణయుక్తము చేసి యున్నారు. దానాదిగుణయుక్తు డొకమనుష్యుడో లేక ఈశ్వరుడో యగును కాని యజ్ఞియ-అగ్ని యెట్లగును? తదుపరి సాయణాచార్యులు ''హోతారమ్'' 'రత్నధాతమమ్' అను నీరెండు విశేషణపదముల కర్థము చేయ

జాలరైరి. 'దేవులయజ్ఞమున హోతానామక' ఋత్విక్, అగ్ని, అని సాయణాచార్యులు వ్రాయుచున్నారు. యజ్ఞియ అగ్ని యజ్ఞమున హోతానామక ఋత్విక్కు ఎట్లు కాగలదు ? విద్వాంసులాలోచింతురు గాక! యజ్ఞమున హోతఋత్విక్ పురోహితుడు మున్నగువారు విద్వాంసులుందురు. అగ్నివంటి జడపదార్థము ఋత్విక్కు ఎన్నడు కాజాలదు. 'రత్నధాతమమ్' అనుపదమునకు సాయణాచార్యులు చేసిన అర్థము విలక్షణముగా నున్నది. 'యాగము యొక్క ఫలరూపమైన రత్నములను ధారణపోషణల నొనర్చు అగ్ని అని సాయణులకథనము. యజ్ఞాది శుభకర్మలఫలము ఈశ్వరాధీనమై యుండును. కర్మఫలదాత యీశ్వరుడుకదా? అగ్ని యధీనమున నుండదు. ఈ విషయమును విద్వాంసులాలోచింతురుగాక ! కర్మఫలము కర్మలనొనర్చు మనుష్యుల (కర్తల) యధీనమున నుండనపుడు అగ్ని యధీనమున నెట్లుండును? ఇట్లు చెప్పుట జడతయే యనదగియున్నది.

సాయణాచార్యులిట అగ్నిపదమును వ్యాఖ్యానించుటలో నిరుక్తము, బ్రాహ్మణగ్రంథములు మున్నగుశాస్త్రప్రమాణముల నియ్యలేదు. ఆప్రమాణముల ననుసరించి అగ్నిపదమునకు అగ్రణీ ఆది యౌగికార్థము గ్రహింపబడును. సాయణాచార్యులు తనమంత్రవ్యాఖ్యానమున నిరుక్తాది ఆర్షగ్రంథములవలన నెట్టిలాభమును గ్రహింపరైరి. తనకథనమును పోషించుటకు ప్రమాణముల నియ్యావలయునను విషయము ఆచార్యులకు విదితముకాదా ? సాయణాచార్యుల మంత్రభాష్యము చెప్పునది వేఱుగాను ప్రమాణములు చెప్పునది వేఱుగాను ఉన్నది. ఈభాష్య మెంత విచిత్రముగా నున్నదో విద్వాంసు లొకింత యాలోచింతురుగాక ! (౧)

మధుచ్ఛన్దా ఋషిః అగ్నిః (ఈశ్వరో, భౌతికశ్చ) దేవతా-
నచృద్ గాయత్రీ ఛందః షడ్జఃస్వరః
సోఽగ్నిః కైః స్తోతవ్యోఽన్వేష్టవ్య గుణో వా అస్తీత్యు పదిశ్యతే.

ఉక్తఅగ్ని ఎవరిచే స్తుతింప దగినదో, లేక అన్వేషింపదగిన గుణములు కలదియో యీమంత్రమున నుపదేశింపబడుచున్నది.

Scanned with CamScanner